**Press Release:**
**Dt:18.08.2026**

# Hyderabad Metro Rail Phase-II – Stakeholder Departments Urged to Expedite NOCs

Highlighting the importance of timely clearances for the Hyderabad Metro Rail Phase-II project, Mr Jayesh Ranjan, Special Chief Secretary, MA&UD, urged all stakeholder departments to expedite the issuance of No Objection Certificates (NOCs). He emphasized that these approvals are critical to securing necessary permissions from the Government of India and ensuring the project advances without delay. A coordination meeting with ministries and departments having existing, ongoing, or proposed projects in the influence area of the seven Phase-II corridors was held at the Secretariat on 17.08.2026. The meeting was convened as part of the process to obtain clearance for the project from the Network Planning Group, Department for Promotion of Industry and Internal Trade (DPIIT). The meeting was chaired by Sri Jayesh Ranjan and attended by Mr. Sarfaraz Ahmad, HMRL MD and Metropolitan Commissioner, HMDA

Mr. Sarfaraz Ahmad, reiterated the urgent need for metro expansion in Hyderabad and requested all departments concerned to issue NOCs for the proposed Phase-II corridors at the earliest. HMRL Joint Managing Director Mr Shivendra Pratap, Commissioners of GHMC, CMC, along with senior officials from South Central Railway, Defense, MoRTH, NHAI, Civil Aviation, GHAIL, DoT, TGSPDCL, TGIIC, HMDA, HUMTA, Irrigation, R&B, GAIL, IOCL, HPCL, and Reliance participated in the meeting.

During the deliberations, alignment details of the proposed seven corridors spanning 122.9 km were presented, along with information on existing and upcoming projects of other departments within the influence area. Permissions relating to sharing of Right of Way with NHAI, MoRTH, Defense authorities, GHMC, CMC, MMC, and R&B, railway crossings, crossing of water bodies including the Musi River at Nagole, gas pipelines, and construction within the Airport boundary were discussed, and Metro requested the respective departments to issue NOCs for these aspects to facilitate smooth progress of the project.

<<>>

**పత్రికా ప్రకటన:**

**18.08.2026**

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–II ప్రాజెక్ట్ ఎన్ఓసీల జారీ ప్రక్రియ వేగవంతం

## భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో సమావేశమయిన ఎంఏయుడీ స్పెషల్ సీఎస్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–II ప్రాజెక్టుకు సకాలంలో అనుమతులు పొందే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు నిరభ్యంతర పత్రాల (ఎన్ఓసీల) జారీని వేగవంతం చేయాలని మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ కోరారు. , కేంద్ర ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు పొందడానికి మరియు ప్రాజెక్టు ఆలస్యం లేకుండా ముందుకు సాగేలా చూడటానికి ఈ అనుమతులు చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఫేజ్–II లో ప్రతిపాదిత ఏడు కారిడార్ల పరిధిలో ఇప్పటికే ఉన్న, కొనసాగుతున్న లేదా ప్రతిపాదిత ప్రాజెక్టులు కలిగిన మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలతో సోమవారం నాడు సచివాలయంలో ఒక సమన్వయ సమావేశం జరిగింది. కేంద్ర పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)కి చెందిన నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ నుండి ప్రాజెక్టుకు అనుమతి పొందే ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ జయేష్ రంజన్ అధ్యక్షత వహించగా, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ మరియు హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ హాజరయ్యారు.

హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ ఆవశ్యకతను శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ పునరుద్ఘాటించారు. ప్రతిపాదిత ఫేజ్–II కారిడార్ల కోసం వీలైనంత త్వరగా ఎన్ఓసీలు జారీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను అభ్యర్థించారు. ఈ సమావేశంలో హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, జీహెచ్ఎంసీ, సీఎంసీ కమిషనర్లతో పాటు, దక్షిణ మధ్య రైల్వే, రక్షణ, రవాణా, ఎన్‌హెచ్ఏఐ, పౌర విమానయానం, జీహెచ్ఏఐఎల్, డీఓటీ, టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఐఐసీ, హెచ్ఎండిఏ, హుమ్టా, నీటిపారుదల, ఆర్&బి, జీఏఐఎల్, ఐఓసీఎల్, హెచ్‌పిసీఎల్ మరియు రిలయన్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు.

122.9 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ప్రతిపాదిత ఏడు కారిడార్ల అలైన్‌మెంట్ వివరాలతో పాటు, వాటి ప్రభావ పరిధిలోని ఇతర శాఖల ప్రస్తుత మరియు రాబోయే ప్రాజెక్టుల సమాచారాన్ని కూడా ఈ సందర్భంగా మెట్రో అధికారులు వివరించారు. NHAI, MoRTH, రక్షణ శాఖ అధికారులు, GHMC, CMC, MMC మరియు R&B లతో భూసేకరణ, రైల్వే క్రాసింగ్‌లు, నాగోల్ వద్ద మూసీ నదితో సహా జలాశయాలను దాటడం, గ్యాస్ పైప్‌లైన్‌లు మరియు విమానాశ్రయ సరిహద్దులోపల నిర్మాణం వంటి వాటికి సంబంధించిన

అనుమతులపై చర్చ జరిగింది. ప్రాజెక్టు సజావుగా సాగేందుకు వీలుగా ఈ అంశాలకు సంబంధించి నిరభ్యంతర పాత్రలను (NOCలు) జారీ చేయాలని మెట్రో రైల్ ఆయా శాఖలను కోరింది.

<<>>

